SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 178 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 08-10-2026

2027 మార్చి నాటికి 4,500పైగా క్లినిక్‌ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



- గ్రామీణులకు నాణ్యమైన వైద్యం
- గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు కీలకపాత్ర పోషిస్తాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు.
- రాష్ట్రంలో నిర్మించిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్' భవనాలను ఆయన ప్రారంభించారు.

గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు కీలకపాత్ర పోషిస్తాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు. రాష్ట్రంలో నిర్మించిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్' భవనాలను మిగతా 2లో

- పాతికేళ్ల ప్రజా ప్రస్థానం.. ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం
- 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం
- భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష
- 'తల్లికి వందనం', విదేశీ వర్సిటీల పాలసీపై కేబినెట్ కీలక నిర్ణయం.. 12 అజెండా అంశాలకు ఆమోదం
- సీఎంను కలిసిన ఆసియా క్రీడల విజేతలు.. 8 పతకాలపై చంద్రబాబు అభినందనలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది.

కేబినెట్ కీలక నిర్ణయం.. 12 అజెండా

అంశాలకు ఆమోదం

సీఎంను కలిసిన ఆసియా క్రీడల విజేతలు..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, మిగతా 2లో

'కొందరు తమ స్వార్థంతో పార్టీని వీడవచ్చు.

గడ్డి తిన్నవారే పార్టీ వీడారు.



- కొందరు తమ స్వార్థ ప్రయోజనాలతో వైఎస్సార్‌సీపీని వీడవచ్చని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు.
- వైఎస్సార్‌సీపీలో ఉన్నప్పుడు కొందరిని విమర్శించిన టీడీపీ నేతలు.. ఇప్పుడు వారినే తమ పార్టీలోకి తీసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

విజయనగరం: కొందరు తమ స్వార్థ ప్రయోజనాలతో వైఎస్సార్‌సీపీని వీడవచ్చని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. మిగతా 2లో

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం



నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేని మిగతా 2లో

దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలి

- ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ
- 'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం
- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
- 2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన



ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, మిగతా 2లో

25 ఏళ్ల నిరంతర నాయకత్వం.. మోదీ ప్రస్థానం దేశానికి స్ఫూర్తి



- గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధానిగా విశిష్ట సేవలు
- దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు
- రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, మహిళా సాధికారతకు పెద్దపీట
- ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు

ప్రభుత్వ నాయకత్వంలో నిరంతరంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, 2014 నుంచి భారత ప్రధానమంత్రిగా దేశానికి సారథ్యం వహిస్తున్న మోదీ ప్రస్థానం క్రమశిక్షణ, పట్టుదల, మిగతా 2లో

- ఉద్యోగులకు రెండు పెండింగ్ ని డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం
- దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది.
- పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.
- ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది
- ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది.

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక..

రెండు డీఏలు విడుదల

మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం



దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది.2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగతా 2లో

'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉంది



- త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం.. బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!
- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ద్రాక్షాలని విమర్శ

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని మిగతా 2లో

రాయలసీమకు ఏం చేశారు రూ.24,000 కోట్లు ఎక్కడ?

చంద్రబాబూ.. నీది నోరా లేకపోతే ఏంటి?: ఆర్కే రోజా ఆగ్రహం

- రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని రోజా విమర్శ
- కరవు, చంద్రబాబు కవలలుగా అభివర్ణన
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రకటించాలని సవాల్



ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, మిగతా 2లో

కరోనా, ఎల్‌నినో కంటే కాంగ్రెస్ డేంజర్

- ఓ వైపు కరెంటు కోతలు.. మరోవైపు జనంపై బిల్లుల వాతలు
- ట్రూ అప్ చార్జీల పేరిట రూ.5,420 కోట్ల వసూలు దుర్మార్గం
- విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టి జనంపై భారం

ఓ వైపు కరెంటు కోతలు, మరో వైపు విద్యుత్ బిల్లుల వాతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో

రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే

సీఎం, డిప్యూటీ సీఎం ధ్యేయం

రాష్ట్రాన్ని పచ్చదనంతో సస్యశ్యామలం చేద్దాం

- హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కడియం నర్సరీ రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకం
- నర్సరీ రైతులకు స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాం.
- పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపు మరింత కీలకం
- కడియంలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ రైతుల సమావేశంలో ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ నాగబాబు



రాష్ట్రాన్ని గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నారని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ నాగబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలనే మిగతా 2లో

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు.కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలి

బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలని పిలుపునిచ్చారు.సరిగ్గా పాతికేళ్ల క్రితం, 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి:

1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం.
2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం.
3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం.
4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం.
5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం.

ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు.గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్ధత (పాలసీ పారాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు.ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

25 ఏళ్ల నిరంతర నాయకత్వం.. మోదీ ప్రస్థానం దేశానికి స్ఫూర్తి

ప్రజాసేవ పట్ల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. గుజరాత్‌లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని, జాతీయ స్థాయిలో వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ఆయన నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని చాటుతోందన్నారు. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మోదీ గారి నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకం. 25 ఏళ్ల ఈ ప్రస్థానం ప్రజాసేవకు అంకితమైన విశిష్ట అధ్యాయంఅని మంత్రి కొనియాడారు. రైతు సంక్షేమాన్ని దేశాభివృద్ధిలో కీలక భాగంగా భావిస్తున్న మోదీ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. జన్‌ధన్ ద్వారా బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడం, ప్రత్యక్ష నగదు బదిలీలతో సంక్షేమ ప్రయోజనాలను లబ్ధిదారులకు అందించడం, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం వంటి చర్యలు సామాన్యుల జీవితాల్లో మార్పుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. పేదలకు గృహాలు, తాగునీరు, ఆరోగ్య సేవలు అందించడంపై దృష్టి సారించడంతో పాటు మహిళల సాధికారత, యువతకు నైపుణ్యాలు, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతితో స్వావలంబన దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను పెంచడంలో మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే 'వికసిత్ భారత్' సంకల్పం భావితరాలకు మెరుగైన భవిష్యత్తును అందించే దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ తనవంతు భాగస్వామ్యాన్ని అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుల అభ్యున్నతి, ఉపాధి అవకాశాల విస్తరణ, సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో ఏళ్లు దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను. 25 ఏళ్ల నిరంతర నాయకత్వాన్ని పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక అభినందనలు అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉంది

బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు.ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు.తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

2027 మార్చి నాటికి 4,500పైగా క్లినిక్‌ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

ఆయన ప్రారంభించారు. కృష్ణా జిల్లా నందివాడ మండలం జొన్నపాడులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. అక్కడి నుంచే రాష్ట్రంలోని 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2027 మార్చి నాటికి 4,500పైగా క్లినిక్‌ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను జనవరి నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండియన్, కమిషనర్ చక్రధర్‌బాబు, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఎండీ బి.స్మరణ్‌రాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ, వెనిగండ్ల, కాగిత, వర్ల, కలెక్టర్ పాల్గొన్నారు.

'కొందరు తమ స్వార్థంతో పార్టీని వీడవచ్చు. గడ్డి తిన్నవారే పార్టీ వీడారు.

వైఎస్సార్‌సీపీలో ఉన్నప్పుడు కొందరిని విమర్శించిన టీడీపీ నేతలు.. ఇప్పుడు వారినే తమ పార్టీలోకి తీసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీని వీడిన వారిని ఉద్దేశించి 'గడ్డి తిన్నవారే పార్టీ వీడారు' అంటూ మండిపడ్డారు.మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తాజాగా మాట్లాడుతూ..'కొందరు తమ స్వార్థంతో పార్టీని వీడవచ్చు. గడ్డి తిన్నవారే పార్టీ వీడారు. వైఎస్సార్‌సీపీలో ఉన్న వాళ్లని బాలకృష్ణ, కళా వెంకటరావులు విమర్శించి ఇప్పుడు వారినే టీడీపీలోకి తీసుకున్నారు. ఇప్పుడు వాళ్లు పూనీతులు అయిపోయారా?. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అన్ని గ్రామాల్లో పోటీ చేయాలి. పుకార్లను నమ్మకుండా పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో ఏకాభిప్రాయంతో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.రెండేళ్లలో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయి. టీడీపీ ప్రభుత్వం పోలవరం ఎత్తు తగ్గించేశారు. అందువలన సుజల స్రవంతికి నీరు వచ్చే పరిస్థితి లేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే ఎత్తిపోతల పథకంతో సాగునీరు ఇస్తాం. వైఎస్సార్‌సీపీ గుర్తింపు కార్డు ఉన్న వారంతా వైఎస్ జగన్ సైన్యం. రానున్న ప్రభుత్వంలో వీరిదే అధికారం అని కామెంట్స్ చేశారు.

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక.. రెండు డీఏలు విడుదల

ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)ను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 37.31 శాతంగా ఉన్న డీఏను 40.04 శాతానికి పెంచింది. ఈ పెంపును 2024 జూలై 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డీఏ పెంపు కారణంగా ఉద్యోగుల బేసిక్ జీతంపై 6.43 శాతం మేర జీతాలు పెరగనున్నాయి.కాగా, పెరిగిన డీఏను 2026 అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనున్నారు. అలాగే 2024 జూలై నుంచి 2026 సెప్టెంబర్ వరకు పెరిగిన డీఏకు సంబంధించిన బకాయిలను కూడా ఉద్యోగులకు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నారు.రివైజ్డ్ పే స్కేల్-2020 ప్రకారం పనిచేస్తున్న ఉద్యోగులకు డీఏను 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచారు. అదేవిధంగా 2015 పే స్కేల్ కింద ఉన్న ఉద్యోగులకు డీఏ 78.06 శాతం నుంచి 81.728 శాతానికి పెరిగింది. UGC/AICTE పే స్కేల్-2016 కింద ఉన్న ఉద్యోగులకు డీఏను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. UGC/AICTE పే స్కేల్-2006 ఉద్యోగులకు డీఏ 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఇక పార్ట్‌టైమ్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లకు కూడా ప్రభుత్వం ఊరటనిచ్చింది. వారికి నెలకు అదనంగా రూ.100 చొప్పున పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మొత్తంగా డీఏ పెంపుతో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు అక్టోబర్ జీతం నుంచి అదనపు ప్రయోజనం లభించనుంది. గత బకాయిలను కూడా జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయడంతో ఉద్యోగులకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుంది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది. అలాగే జూలై 2024 నుంచి డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2015 పే స్కేల్ ఉద్యోగులకు కూడా డీఏ 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచింది.యూజీసీ, ఏఐసీటీఈ పే స్కేల్ల ఉద్యోగులకు కూడా డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2016 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 46 శాతం నుంచి 50 శాతానికి, జూలై 2024 నుంచి డీఏ 50 శాతం నుంచి 53 శాతానికి పెంచింది. అలాగే 2006 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 230 శాతం నుంచి 239 శాతానికి, జూలై 2024 నుంచి 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.పెంచిన డీఏ అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1న చెల్లించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 33 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లించనుంది. అదే విధంగా జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 27 వాయిదాల్లో చెల్లింపులు జరుపనుంది. డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు. పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

కేబినెట్ కీలక నిర్ణయం.. 12 అజెండా అంశాలకు ఆమోదం

గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది.తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది .అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది.ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం ఈరోజు (బుధవారం) సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించారు. 12 అజెండా అంశాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ అజెండా పూర్తి అయినా వెంటనే ఇతర అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఏపీ మంత్రి మండలి తీర్మానం ప్రవేశపెట్టింది. మోదీ పరిపాలనను ప్రశంసిస్తూ సీఎం, మంత్రులు మాట్లాడారు.మోదీ పరిపాలనను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ప్రశంసించారు. ఆయనను అభినందిస్తూ చేసిన రెండు పేజీల తీర్మానాన్ని చదివి మంత్రి నారా లోకేశ్ వినిపించారు. సీఎంగా, ప్రధానిగా 25 ఏళ్లు పనిచేసి ప్రజలను మెప్పించడం సామాన్యమైన విషయం కాదని సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. మనం కూడా 25 ఏళ్లు వరుసగా పాలనలో ఉండలేకపోయామని ప్రస్తావించారు. కొంతమంది సీఎంగా 25 ఏళ్లు పనిచేసిన సంస్కరణలు తీసుకురాలేకపోయారని చెప్పుకొచ్చారు. కానీ జనాన్ని మెప్పించి పరిపాలన చేయడమే గాకుండా సంస్కరణలు కూడా చేసి జనాన్ని మోదీ ఒప్పించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి విజేతలుగా నిలిచిన ఏపీ క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా ఆసియా క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు సీఎం అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ఏపీ ఖ్యాతిని నిలిపారంటూ క్రీడాకారులను ప్రశంసించారు. ఈరోజు(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును ఆసియా క్రీడల విజేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారులు సాధించిన పతకాలు, అత్యుత్తమ ప్రదర్శనను ముఖ్యమంత్రి కొనియాడారు.రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షించారు. జ్యోతిసురేఖ, చరణి, గణేష్ మణిరత్నం, ధీరజ్ బొమ్మదేవరతో సీఎం సమావేశమయ్యారు. 3 క్రీడాంశాల్లో ఏపీ క్రీడాకారులకు 8 పతకాలు సాధించినట్లు చంద్రబాబుకు శాప్ ఎండీ భరణి వివరించారు. 3 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్య పతకాలు ఏపీ క్రీడాకారులు సాధించారన్నారు. మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సాహం అందిస్తామని.. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

ప్రధాని మోదీ పాలనా సంస్కరణలను స్ఫూర్తిగా తీసుకుంటాం: మంత్రి కొలుసు పార్థసారథి

ప్రభుత్వాధిపతిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రధాని మోదీ పాలనా సంస్కరణలు, కట్టుబాట్లను స్ఫూర్తిగా తీసుకుని ఆయా జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారని అన్నారు.

సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ భేటీ..

మరోవైపు.. కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. రాజధానిలో కేటగిరి -4, ఎండోమెంట్ భూముల అంశంపై సీఎంతో చర్చించారు. న్యాయపరమైన అంశాలను చర్చించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం దాదాపు 3 గంటల పాటు కొనసాగింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు సంబంధించి మొత్తం 12 కీలక ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.బాపట్ల జిల్లా రేపల్లెలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.58.42 కోట్ల అంచనా వ్యయంతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే ఆసుపత్రి నిర్వహణ కోసం అదనంగా 66 పోస్టులను మంజూరు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా ఉద్యానవన శాఖను మరింత పటిష్టం చేసేందుకు రూ.20.62 కోట్ల వ్యయంతో హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రాజెక్టును అమలు చేయనున్నారు.

రాయలసీమకు ఏం చేశారు

రొమ్ము క్యాన్సర్‌పై విద్యార్థినులకు అవగాహన

రొమ్ము క్యాన్సర్‌పై అపోహలు వీడాలి.. అవగాహన పెరగాలి

విద్యార్థినులకు 'సెల్ఫ్ ఎగ్జామినేషన్'పై వైద్యుల అవగాహన

క్యాన్సర్‌ను జయించాలంటే ముందస్తు పరీక్షలే కీలకం



కర్నూలు వైద్యం, అక్టోబర్ 07, (సీమకిరణం న్యూస్): క్లస్టర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల (ఎ), కర్నూలులో ఎన్ఎస్ఎస్ మరియు కర్నూలు మెడికల్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కర్నూలు మెడికల్ కాలేజీ జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి, జనరల్ సర్జరీ ప్రొఫెసర్, ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి శ్యామల ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక లక్షణాలు, ముందస్తు జాగ్రత్తలు, ముందస్తు గుర్తింపు ప్రాధాన్యత గురించి విద్యార్థినులకు వివరించారు. ప్రతి నెల మహిళలు స్వయంగా నిర్వహించుకోగల రొమ్ము స్వీయ పరీక్ష విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. అలాగే రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అయినప్పుడు అందుబాటులో ఉన్న శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ తదితర చికిత్సా విధానాల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్‌పై సమాజంలో ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం, అవసరమైన స్క్రీనింగ్ చేయించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ. జయలక్ష్మి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి. నికిత, డాక్టర్ పి. హెలెన్ కుమారి, డాక్టర్ టి. పద్మతో పాటు సుమారు 180 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రతి ఇంటి వద్ద నిఘా వ్యవస్థ తప్పనిసరి

నేరాల నివారణకు ప్రజల సహకారం అవసరం

ప్రజల భద్రతకు సీసీ కెమెరాలే రక్షణ కవచం

పిల్లల కదలికలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ముఖ్యం

కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ



కర్నూలు క్రైం, అక్టోబర్ 07, (సీమకిరణం న్యూస్) : సమాజంలో నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కాలనీలు, నివాస ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ?ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ఇంటి యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సీసీ కెమెరాలు ప్రజల రక్షణకు రక్షణ కవచంలా పనిచేస్తాయని, వీటి ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు నేరం జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన పట్టుకునేందుకు పోలీసులకు బలమైన ఆధారాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి వద్ద, అపార్ట్‌మెంట్లలో నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక, వారి కదలికలపై నిరంతరం దృష్టి సారించాలని విక్రమసింహ హితవు పలికారు. వీధుల్లో గానీ, ఇంటి పరిసరాల్లో గానీ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే ఏమాత్రం అలసత్వం వహించకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలంతా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరిస్తూ, ముందస్తు భద్రతా చర్యలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రోగుల ప్రాణ భద్రతే తొలి ప్రాధాన్యత



ఆర్ఎంపీలు పరిధి దాటి వైద్యం చేయొద్దు

సీఐ వెంకట్రామిరెడ్డి

ఎస్సై నాగార్జున

ప్యాపిలి, అక్టోబర్ 7 (సీమ కిరణం న్యూస్): ప్యాపిలి పట్టణంలోని ఆర్ఎంపీ వైద్యులతో ప్యాపిలి సీఐ వెంకట్రామిరెడ్డి, ఎస్సై నాగార్జున అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల పట్ల ఆర్ఎంపీలు పాటించాల్సిన జాగ్రత్తలు, చేయాల్సినవి--చేయకూడనివి పై అవగాహన కల్పించారు. రోగులకు అవసరమైన ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, తీవ్రమైన కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి ఎలాంటి ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో రోగులను డోన్ ప్రభుత్వ ఆసుపత్రి లేదా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అదేవిధంగా తమకు ఉన్న వైద్య పరిధి, అర్హతలకు మించి చికిత్సలు చేయకూడదని, అనుమతి లేని విధంగా మందులు లేదా వైద్య సేవలు అందించరాదని స్పష్టం చేశారు. తీవ్రమైన కేసులను తమ వద్దే ఉంచుకుని చికిత్సలో జాప్యం చేయడం వల్ల రోగుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రోగుల వివరాలు, చికిత్సకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రోగులతో బాధ్యతాయుతంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని పోలీసులు సూచించారు. వైద్య సేవల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించే హామీలు ఇవ్వకూడదని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తమ పరిధికి మించిన కేసులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేసి వైద్యులతో సమన్వయంతో పనిచేయాలని సీఐ వెంకట్రామిరెడ్డి, ఎస్సై నాగార్జున సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

రూ.6 వేలకే 200 ఇంచుల స్క్రీన్..

మీ ఇంటినే థియేటర్‌గా మార్చేసే ఆఫర్!



పెద్ద టీవీ కోసం భారీ మొత్తాన్ని ఖర్చు చేయకుండా, తక్కువ బడ్జెట్‌లో పెద్ద స్క్రీన్ అనుభూతిని పొందాలనుకునేవారికి మినీ ప్రొజెక్టర్ మంచి ప్రత్యామ్నాయంగా ఉండొచ్చు. అయితే రూ.6 వేలకే 200 ఇంచుల స్క్రీన్ అనేది ప్రతి ప్రొజెక్టర్ మోడల్‌కు వర్తించదు. పండుగల సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలు భారీ సేల్స్‌కు సిద్ధమయ్యాయి. ౫ఝఓశీఅ, ఖీశ్రీఅజూఝితీ తమ ప్రత్యేక సేల్ ఈవెంట్లలో ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందించనున్నాయి. అక్టోబర్ 8 నుంచి ౫ఝఓశీఅ +తీవఘ్ ×అఎఝుఅ ఖీవర్అఝుశ్రీ, ఖీశ్రీఅజూఝితీ దీఅస్త్ర దీఅశ్రీశ్రీఅశీఅ ఝుఎం సేల్స్ ప్రారంభం కానున్నాయి. ఈ సేల్స్‌లో మొబైల్స్, స్మార్ట్ టీవీలు, ప్రొజెక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లపై భారీ ఆఫర్లు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా పెద్ద స్క్రీన్ అనుభూతిని కోరుకునే వారికి మినీ ప్రొజెక్టర్లపై వచ్చే డిస్కౌంట్లు ఆసక్తికరంగా మారాయి.

స్మార్ట్ టీవీలు, ప్రొజెక్టర్లపై భారీ డిస్కౌంట్లు:

అమెజాన్ సేల్‌లో స్మార్ట్ టీవీలు, ప్రొజెక్టర్లపై 65 శాతం వరకు తగ్గింపు లభించనున్నట్లు పేర్కొంటోంది. సాధారణంగా 100 ఇంచులు లేదా అంతకంటే పెద్ద స్క్రీన్ ఉన్న టీవీల ధరలు భారీగా ఉంటాయి. కొన్ని మోడళ్లకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి రావచ్చు. అంత పెద్ద మొత్తాన్ని ఖర్చు చేయకుండా పెద్ద స్క్రీన్‌పై సినిమాలు, వెబ్ సిరీస్‌లు చూడాలనుకునేవారికి మినీ ప్రొజెక్టర్ ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.

రూ.6 వేల బడ్జెట్‌లోనే పెద్ద స్క్రీన్ అనుభవం

మీ ఇంట్లో ప్రత్యేకంగా టీవీ పెట్టడానికి ఎక్కువ స్థలం లేకపోయినా మినీ ప్రొజెక్టర్‌తో పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో చిన్న పరిమాణంలో, సులభంగా తీసుకెళ్లగలిగే అనేక ప్రొజెక్టర్ మోడళ్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఇంట్లోని తెల్లటి గోడ లేదా ప్రొజెక్షన్ స్క్రీన్ వైపు ఉంచి వీడియోలను పెద్ద పరిమాణంలో చూడొచ్చు. కొన్ని మోడళ్ల ధరలు సేల్ సమయంలో రూ.6 వేల పరిధిలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో తక్కువ బడ్జెట్‌లో హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సెటప్ చేసుకోవాలని భావించే వారికి ఇవి ఆకర్షణీయమైన ఆప్షన్‌గా మారుతున్నాయి.

32 ఇంచుల నుంచి ఏకంగా 200 ఇంచుల వరకు స్క్రీన్:

మినీ ప్రొజెక్టర్లలో ప్రధాన ఆకర్షణ వాటితో పొందగలిగే పెద్ద డిస్‌ప్లే. మోడల్, గది పరిమాణం, ప్రొజెక్టర్ సామర్థ్యాన్ని బట్టి 32 ఇంచుల నుంచి 200 ఇంచుల వరకు స్క్రీన్‌ను ప్రొజెక్ట్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంటే పెద్ద టీవీ కొనుగోలు చేయకుండానే ఇంట్లోనే భారీ స్క్రీన్‌పై సినిమాలు, స్పోర్ట్స్, ఓటీటీ కంటెంట్ చూసే అనుభూతిని పొందొచ్చు. ముఖ్యంగా మూవీ లవర్స్, ఓటీటీ కంటెంట్ ఎక్కువగా చూసేవారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రొజెక్టర్ కొనేముందు ఈ ఫీచర్లు తప్పక చెక్ చేయండి

సేల్‌లో తక్కువ ధర కనిపించిందని వెంటనే ప్రొజెక్టర్‌ను కొనుగోలు చేయడం మంచిది కాదు. కొన్ని ముఖ్యమైన ఫీచర్లను ముందుగా పరిశీలించాలి.

ప్రొజెక్టర్‌లో ఏ ఆపరేటింగ్ సిస్టమ్ ఉంది?

చీవ్‌టశ్రీఅఞ,్శీబుబఎవ వంటి యాప్స్‌కు సపోర్ట్ ఉందా?

ఔఅ-ఖీఅ కనెక్టివిటీ అందుబాటులో ఉందా?

దీశ్రీబవ్‌శీశ్రేష్ఠ సపోర్ట్ ఉందా?

ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్ వంటి పరికరాల కోసం ఎణవీ×/ఇతర పోర్టులు ఉన్నాయా?

బ్రైట్‌నెస్, రిజల్యూషన్ ఎలా ఉన్నాయి?

కస్టమర్ రివ్యూలు, రేటింగ్‌లు ఎలా ఉన్నాయి?

ఈ అంశాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు నిర్ణయం తీసుకోవడం మంచిది.

పెద్ద టీవీ కోసం భారీ మొత్తాన్ని ఖర్చు చేయకుండా, తక్కువ బడ్జెట్‌లో పెద్ద స్క్రీన్ అనుభూతిని పొందాలనుకునేవారికి మినీ ప్రొజెక్టర్ మంచి ప్రత్యామ్నాయంగా ఉండొచ్చు. అయితే రూ.6 వేలకే 200 ఇంచుల స్క్రీన్ అనేది ప్రతి ప్రొజెక్టర్ మోడల్‌కు వర్తించదు. అందుకే సేల్‌లో ధరతో పాటు స్పెసిఫికేషన్లు, వారంటీ, రివ్యూలు తప్పకుండా పరిశీలించి కొనుగోలు చేయడం మంచిది.

ఘనంగా అంగన్వాడీ ఉత్సవం ముగింపు

సీడీపీఓ శంషాద్ బేగం





జలదుర్గం, అక్టోబర్ 7 (సీమ కిరణం న్యూస్) : జలదుర్గం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవం ముగింపు కార్యక్రమాన్ని బుధవారం సీడీపీఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, టీహెచ్ఆర్ మదర్స్‌కు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ శంషాద్ బేగం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి సమతుల ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు తదితరాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు, టీహెచ్ఆర్ మదర్స్ తదితరులు పాల్గొన్నారు.

డీపీఓ ఫణికుమార్ నాయక్

ఘన సన్మానం

పంచాయతీ కార్యదర్శులు





ప్యాపిలి, అక్టోబర్ 7 (సీమ కిరణం న్యూస్): ప్యాపిలి మండలానికి నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఫణికుమార్ నాయక్ తొలిసారిగా వచ్చిన సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. బుధవారం ప్యాపిలి ఎంపీడీఓ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు డీపీఓ ఫణికుమార్ నాయక్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మండలానికి తొలిసారి వచ్చిన డీపీఓకు సాదర స్వాగతం పలకడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారుల సూచనల మేరకు సమన్వయంతో పనిచేస్తామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్,మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఈదురు పద్మాకర్ కి ఘన సత్కారం



వెల్దుర్తి, అక్టోబర్ 07, (సీమకిరణం న్యూస్) : కర్నూలు హ్యూమన్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఈదురు పద్మాకర్ గారికి ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించిన సందర్భంగా కర్నూలులో ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొని ఆయనను శాలువాతో కప్పి, శుభాకాంక్షలు తెలియజేసిన వారిలోనాయకంటి సూర్యచంద్ర కర్నూలు జిల్లా కన్వీనర్, హ్యూమన్ రైట్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇండియా బోయ అన సూర్యుడు కర్నూలు జిల్లా కార్యకర్త బోయ గంగాధర్ కల్లూరు మండల అధ్యక్షుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈదురు పద్మాకర్ సామాజిక సేవలకు మరియు మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషికి గాను ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని కొనియాడారు.

పోషణ మాసోత్సవంలో వెల్దుర్తి ప్రాజెక్టుకు మూడు అవార్డులు





వెల్దుర్తి , అక్టోబర్ 07, (సీమకిరణం న్యూస్) : కర్నూలు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ స్థాయిలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆధ్వర్యంలో సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రాజెక్టుకు మూడు అవార్డులు లభించాయి. పోషణ మాసోత్సవ కార్యక్రమాలను ముందుండి సమర్థవంతంగా నిర్వహించి వెల్దుర్తి ప్రాజెక్టును ప్రథమ స్థానంలో నిలిపినందుకు వెల్దుర్తి ప్రాజెక్టు సీడీపీఓ పీ. లూక్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి చేతుల మీదుగా బెస్ట్ ఛాంపియన్ అవార్డు అందజేశారు.అదేవిధంగా వెల్దుర్తి 8వ అంగన్వాడీ కేంద్రం కార్యకర్త కొండ రేణుకమ్మకు ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డు అందించి సన్మానించారు. అదే కేంద్రానికి చెందిన శ్రీమతి సరస్వతిను బెస్ట్ మదర్గా ఎంపిక చేసి సన్మానించారు. అలాగే కలగొట్ల గ్రామంలోని 2వ అంగన్వాడీ కేంద్రానికి చెందిన తుపాకుల విక్రమ్ కుమార్ 7 నెలల బాబుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా స్థాయిలో జరిగిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో వెల్దుర్తి ప్రాజెక్టుకు మూడు అవార్డులు దక్కడం పట్ల సీడీపీఓ, అంగన్వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు సాధించిన సీడీపీఓ పీ. లూక్, కొండ రేణుకమ్మ, సరస్వతిలకు తోటి అంగన్వాడీ సిబ్బంది, సూపర్‌వైజర్లు, వెల్దుర్తి ప్రాజెక్టు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com

కుప్పకూలిన బంగారు గని..



జకార్త: ఇండోనేసియాలోని వెస్ట్ సుమత్రా ప్రావిన్స్‌లో బంగారు గని శుక్రవారం కుప్పకూలింది. ఈ ఘటనలో 15 మంది సజీవ సమాధి అయ్యారు. తప్పిపోయిన మరో ఏడుగురి ఆచూకీ కోసం అధికారులు గాలిస్తున్నారు. ఇండోనేసియాలో అక్రమ మైనింగ్‌లు నిర్వహించడం పరిపాటిగా మారింది. రక్షణ చర్యలు లేకుండానే డబ్బు ఆశ చూపి అక్రమార్కులు పనులు చేయించుకుంటున్నారు. దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో పెట్టిన దీపంలా మారాయి. మైనింగ్ జరుగుతున్న ప్రాంతానికి చేరుకోవడం కూడా అధికారులకు పెద్ద పనిగా మారింది.అయితే భారీ వర్షాలవల్లే ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. గురువారం సాయంత్రం నుంచి ఇండోనేసియాలోని చాలా ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. వర్షం ధాటికి సోలోక్ జిల్లాలోని అక్రమ గని కూలిపోయిందని ప్రావిన్షియల్ డిజాస్టర్ ఏజెన్సీ హెడ్ ఇర్వాన్ ఎఫెండి తెలిపారు. గనిలో చిక్కుకుపోయిన మృతదేహాలు, క్షతగాత్రులను బయటకి తీసుకురావడానికి అధికారులు శ్రమిస్తున్నారు.ఘటనా స్థలానికి చేరుకోవడానికే 8 గంటలపాటు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుందని అధికారుల బృందంలోని ఓ సభ్యుడు తెలిపారు. ఈ లోపు క్షతగాత్రుల పరిస్థితి విషమించే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. తమ కుటుంబ సభ్యులు కనిపించట్లేదని ఇప్పటికే పలువురు ఫిర్యాదు చేశారు. సంఘటన జరిగినప్పుడు గనిలో 25 మంది వరకు ఉన్నారని.. 15 మంది మరణించారని, ముగ్గురు తీవ్రంగా గాయపడగా.. ఏడుగురు ఆచూకీ లభించట్లేదని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు.

అమెరికాలో హిందూ ఆలయంపై దాడి



కాలిఫోర్నియాలోని ఒక హిందూ ఆలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. శాక్రమెంటోలోని బాప్స్ శ్రీ స్వామినారాయణ్ మందిరంపై "హిందువులు వెళ్లిపోవాలి" అంటూ నినాదాలు రాసి అక్కడ విధ్వంసం సృష్టించినట్లు ఆసంస్థ తెలిపింది. పది రోజుల వ్యవధిలోనే హిందువులకు వ్యతిరేకంగా ఇలాంటి దాడులు జరగడం ఇది రెండోసారి అని బాప్స్ ప్రజా వ్యవహారాల విభాగం పేర్కొంది. ఈ నెల 17న న్యూయార్క్‌లోని స్వామి నారాయణ్ మందిర్ వద్ద కూడా ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. ఈ ఘటనను తమ సంస్థ తీవ్రంగా ఖండిస్తోందని బాప్స్ పేర్కొంది. ఇలాంటి విద్వేషపూరితమైన నేరాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. తాజాగా కాలిఫోర్నియాలో జరిగిన దాడిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఆ నాలుగు విషయాలను భార్య దగ్గర దాచాల్సిందే లేదంటే జీవితం నరకం



సాధారణంగా భార్యాభర్తల మధ్య రహస్యాలు ఉంటే జీవితం నరకప్రాయమవుతుందని చెబుతుంటారు. సంసారం సాఫీగా సాగాలంటే అన్ని విషయాలను ఒకరికొకరు పంచుకోవాలని అంటుంటారు. కానీ అచార్య చాణిక్యుడు మాత్రం మగవాడు తన జీవితం నరకం కాకూడదంటే భార్య దగ్గర ఓ నాలుగు విషయాలను రహస్యంగా ఉంచాలని తెలిపాడు. పొరపాటున కూడా ఆ నాలుగు విషయాలను భార్యకు చెప్పకూడదని తన నీతిశాస్త్రంలో పేర్కొన్నాడు. చాణిక్యుడు భార్య దగ్గర గోప్యంగా ఉంచాలన్న నాలుగు విషయాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

తన బలహీనత

మగవాళ్లు తమ బలహీనతను ఎప్పుడూ భార్యలకు తెలియకుండా దాచుకోవాలని ఆచార్య చాణిక్యుడు చెప్పారు. భర్త బలహీనతలు తెలిస్తే భార్య వాటిని ఉపయోగించుకుని తనకు కావాల్సిన పనులు చేయించుకుంటుందని, నలుగురిలో మిమ్మల్ని మీరుగా ఉండకుండా చేస్తుందని పేర్కొన్నారు. దాంతో మగవాళ్లు ప్రజా జీవితంలో ఇబ్బంది పడుతారని తెలిపారు.

తన సంపాదన

భర్త తన బలహీనతతోపాటు భార్య దగ్గర దాచి ఉంచాల్సిన మరో విషయం సంపాదన అని చాణిక్యుడు పేర్కొన్నారు. భర్త తన పూర్తి సంపాదన గురించి భార్యకు చెబితే.. అందులోని ప్రతి పైసాకు లెక్కలు అడుగుతుందని, అవసరమైన ఖర్చులకు కూడా అడ్డు తగులుతుందని తెలిపారు. దాంతో చిన్న ఖర్చు కూడా భార్యకు తెలిసి గొడవకు దిగుతుందని, ఇది సంసారాన్ని దెబ్బతీస్తుందని చెప్పారు.

చేసిన దానం

భార్య దగ్గర భర్త దాచి ఉంచాల్సిన మూడో విషయం తాను చేసిన దానం గురించి. చేసిన దానం గురించి భార్యకు చెబితే ఆ దానం ఎందుకు చేశావని గొడవపడవచ్చునని, దాంతో చేసిన దానం వ్యర్థమవుతుందని చాణిక్యుడు చెప్పారు. అలాంటి దానంతో పుణ్యం దక్కదని అన్నారు.

జరిగిన అవమానం

భర్త తన భార్య దగ్గర గోప్యంగా ఉంచాల్సిన మరో విషయం జరిగిన అవమానమని అచార్య చాణిక్యుడు తెలిపాడు. భర్తకు జరిగిన అవమానం ఏ భార్య కూడా సహించదు. దాంతో భర్తకు జరిగిన అవమానం గురించి తలుచుకుని బాధపడుతుందని, ఇంట్లోని ఇతరులకు చెప్పుకుని ఆవేదన చెందుతుందని, దాంతో ఇంట్లోని వారందరూ బాధపడే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.

అక్టోబర్ 3 నుంచి ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు



దసరా నవరాత్రులకు ఇంద్రకీలాద్రి ముస్తాబవుతున్నది. కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. అక్టోబర్ 3న ఘట స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అదే నెల 12న విజయదశమి వేడుకతో ముగుస్తాయి. అదే రోజు సాయంత్రం కృష్ణా నదిలో తెప్పోత్సవం జరుగనుంది. శరన్నవరాత్రులు దుర్గాదేవి అవతారాలను శక్తి, జ్ఞానానికి సంబంధించిన దేవతగా పూజిస్తారు. ముల్లోకాలకు మూలపుటమ్మ దుర్గమ్మను ఆశ్వయుజ మాసంలో వచ్చే శరన్నవరాత్రులలో దర్శిస్తే ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని కూడా పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారు. ఇక దసరా నవరాత్రుల్లో అమ్మవారు ఏ రోజు ఏ అలంకారంలో దర్శనమిస్తారో తెలుసుకుందాం..

అమ్మవారి అలంకారాలు..

అక్టోబర్ 3- బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారం
అక్టోబర్ 4- గాయత్రీ దేవి అలంకారం
అక్టోబర్ 5- అన్నపూర్ణా దేవి అలంకారం
అక్టోబర్ 6- లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం
అక్టోబర్ 7- మహా చండీ దేవి అలంకారం
అక్టోబర్ 8- మహాలక్ష్మీ దేవి అలంకారం
అక్టోబర్ 9- సరస్వతీ దేవి అలంకారం (మూల నక్షత్రం)
అక్టోబర్ 10- దుర్గా దేవి అలంకారం (దుర్గాష్టమి)
అక్టోబర్ 11- మహిషాసుర మర్దిని దేవి అలంకారం (మహర్నవమి)
అక్టోబర్ 12- ఉదయం మహిషాసుర మర్దిని దేవిగా, సాయంత్రం రాజరాజేశ్వరి దేవిగా అలంకారం (విజయదశమి)

మర్చిపోయే ప్రసక్తి ఉండదు

ఊహ తెలిసింది మొదలు.. మెదడులో అన్నీ స్టోర్ అవుతుంటాయి. ఫలాన రోజు అలా జరిగింది.. ఆ రోజు మేం అక్కడికి వెళ్లాం.. అది చేశాం.. ఇది తిన్నాం.. అని చెబుతుంటాం. అయితే, అన్ని మెమొరీస్‌కి కచ్చితంగా ఓ ట్యాగ్ ఉంటుంది. అదే తేది. సందర్భాలు, సంఘటనలు.. ఇలా ఏదైనా తేదీలతోనే గుర్తు పెట్టుకుంటాం. తిరిగి సెలెబ్రేట్ చేసుకుంటాం. ఎంత గుర్తుకున్నా కాలక్రమంలో కొన్ని ఈవెంట్స్‌ని మర్చిపోతుంటాం. అవి పుట్టినరోజులు అయ్యిండొచ్చు%% పెళ్లి రోజులు కావచ్చు.. అలా జరగకుండా ఉండాలంటే? ఈవెంట్ ఏదైనా మిస్ కాకుండా అటెండ్ అవ్వాలంటే? సింపుల్‌గా గూగుల్ క్యాలెండర్ సాయం తీసుకోవచ్చు. సంప్రదాయ పద్ధతిలోనే కాకుండా.. చాలా సింపుల్ టెక్నిక్‌తో ముఖ్యమైన తేదీల్ని ఆయా కాంటాక్ట్‌లకు జత చేయొచ్చు. ఉదాహరణకు.. మీ ఫోన్‌లోని ఓ వ్యక్తి పుట్టిన రోజుని గుర్తుంచుకోవాలి అనుకుందాం. అప్పుడు ఏం చేస్తారంటే.. ఫోన్‌లోని గూగుల్ కాంటాక్ట్స్‌లోకి వెళ్లాలి. అతని ఫోన్ నెంబర్‌ని ట్యాప్ చేయాలి. తిరిగి తెర పైభాగంలో కనిపించే 'పెన్సిల్ ఐకాన్'ని



తాకాలి.దీంతో ఎడిట్ కాంటాక్ట్ ఓపెన్ అవుతుంది. అక్కడ కనిపించే ఆప్షన్స్‌లోని 'యాడ్ సిగ్నిఫికెంట్ డేట్'ని ట్యాప్ చేయాలి. దీంతో వారికి సంబంధించిన ముఖ్యమైన తేదీలను మార్క్ చేయవచ్చు. 'నోట్స్'లో ఆ తేదీ గురించి రాయొచ్చు. ఉదాహరణకు పుట్టిన రోజు అయితే.. ఎలా ప్లాన్ చేయాలో డిస్‌క్రిప్షన్ రాసుకుని 'సేవ్' చేయాలి. అంతేకాదు.. ఆయా ముఖ్యమైన తేదీలను నోటిఫికేషన్స్ రూపంలో మీకు ఒకటిరెండ్రోజులకు ముందే వచ్చేలా చేయొచ్చు. అందుకు యాడ్ చేసి సిగ్నిఫికెంట్ డేట్ పక్కనే కనిపించే 'బెల్' ఐకాన్‌ని సెలెక్ట్ చేయాలి. ఏ రోజు.. ఏ టైమ్‌కి మీకు నోటిఫికేషన్ రావాలో సెట్ చేసుకునే వీలుంది. ఈ ప్రాసెస్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో ఒకేలా ఉంటుంది. ఒకవేళ మీరు దీన్ని డెస్క్‌టాప్ మీద చేద్దాం అనుకుంటే.. గూగుల్ కాంటాక్ట్స్ వెబ్‌సైట్ ఓపెన్ చేసి తేదీలను యాడ్ చేసుకోవచ్చు. ఒకవేళ ఎప్పుడైనా ఈవెంట్స్‌ని తొలగించాలను కుంటే%% గూగుల్ కాంటాక్ట్స్‌లోకి వెళ్తే 'రిమూవ్' ఆప్షన్ కనిపిస్తుంది. ట్యాప్ చేస్తే సరి! అంతేకాదు.. 'హైడ్' కూడా చేసుకోవచ్చు.

తక్కువ ఖర్చుతోనే లక్షద్వీప్ టూర్ ప్యాకేజీలు మిస్ చేసుకోకండి

ప్రపంచంలోని అత్యంత అద్భుతమైన ఉష్ణమండల ద్వీప వ్యవస్థలలో లక్షద్వీప్ ఒకటి. కేరళ తీరానికి 220-440 కిలో మీటర్ల దూరంలో ఇది ఉంది. ఈ ద్వీపాలు విలువైన పర్యావరణ, సాంస్కృతిక వారసత్వాన్ని భావి తరాలకు అందిస్తున్నాయి. ఈ ద్వీపాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది పగడపు దిబ్బ. ఇది ఒక సహజమైన విశ్రాంతి ప్రదేశం. ఈ లక్షద్వీప్ 36 ద్వీపాల సమూహం. ఈ లక్షద్వీప్ నీటి అడుగున దృశ్యాలు రంగురంగులుగా ఊపిరిబిగపట్టి చూడాల్సినంత సుందరంగా ఉంటాయి. లక్షద్వీప్ సరస్సు ఈత కొట్టడానికి, విండ్-సర్ఫింగ్, డైవింగ్, స్నార్కెలింగ్, కయాకింగ్ లాంటి నీటి క్రీడలకు అనువుగా ఉంటుంది.

ఇక్కడ ప్రతి ద్వీపంపైన మంచు తెల్లని పగడపు ఇసుకతో కప్పి ఉంటుంది. తేట తెల్లని నీరు, రకరకాల సముద్ర జీవులు ఈ ద్వీపాల అందాన్ని ఇనుమడింపజేస్తుంటాయి. ఈ ద్వీపాలు ప్రధాన భూభాగానికి అనుసంధానమై, పర్యాటకుల కోసం ఇక్కడ ఓడ, హెలికాప్టర్, ఎయిర్‌లైన్స్, మెకనైజ్డ్ సెయిలింగ్ లాంటి సదుపాయాలను కలిగి ఉన్నాయి. ఈ లక్షద్వీప్‌ను సందర్శించాలనుకునే వారికి రకరకాల ప్యాకేజీలు ఉన్నాయి. ఆ ప్యాకేజీల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

1. లక్షద్వీప్ సముద్రం

లక్షద్వీప్ సముద్రం అనేది ఐదు రోజుల సముద్ర యాత్ర. %వీ.ఎ% కవరత్తి ఓడలో కవరత్తి, కల్పేని, మినీకాయ్ దీవులను సందర్శించవచ్చు. ఈ ప్యాకేజీ కింద ఐదు రోజుల దీవుల పర్యటన పగటివూట ఉంటుంది. మధ్యాహ్నం లంచ్ అందిస్తారు. రాత్రి వేళల్లో ఓడలోనే బస చేస్తారు. %వీ.ఎ% కవరత్తిలో 150 డైమండ్ క్లాస్ వసతి ఉంది. పగటిపూట యాత్ర సందర్భంగా ఈత, స్నార్కెలింగ్ ఇతర వాటర్ స్పోర్ట్స్‌ను సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. ఏడాది నుంచి 10 ఏళ్ల వయసు వరకుగల పర్యాటకులను చిన్న పిల్లలుగా పరిగణిస్తారు.

చార్జీలు (డైమండ్ క్లాస్)
పెద్దలకు %-% రూ.37500 ం 5 శాతం జీఎస్టీ
పిల్లలకు %-% రూ.33000 ం 5 శాతం జీఎస్టీ
చార్జీలు (గోల్డ్ క్లాస్)
పెద్దలకు %-% రూ.28500 ం 5 శాతం జీఎస్టీ
పిల్లలకు %-% రూ.22500 ం 5 శాతం జీఎస్టీ
నోట్: డిసెంబర్ నెలలో 10 శాతం పెంపు వర్తిస్తుంది.

2. స్వేయింగ్ పామ్ ప్యాకేజీ

ఈ స్వేయింగ్ పామ్ ప్యాకేజీ అనేది మినికాయ్ దీవికి ఆరు నుంచి ఏడు రోజుల టూర్. పర్యాటకుల కోసం ప్రత్యేకమైన %ూ/ఎ% కాటేజీలతోపాటు బీచ్‌ల ముందు నిర్మించిన ఇతర వ్యక్తిగత కాటేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. %వీ.ఎ% అరేబియన్ సముద్రం, %వీ.ఎ% లక్షద్వీప్ సముద్రం, కవరత్తి ఓడలలో ప్రయాణం సాగుతుంది.

3. మెరైన్ వెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్

మెరైన్ వెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ 4 నుంచి 7 రోజుల ప్యాకేజీ. కర్మత్ వరకు ఈ టూర్ ఉంటుంది. సముద్ర జీవుల ఔన్నత్యాన్ని, అందాలను ఆస్వాదించడానికి ఈ ప్యాకేజీ బాగుంటుంది. ఈ ప్యాకేజీలో ప్రతి పర్యాటకుడు దీవిపై 2 నుంచి 5 రోజులు సరదాగా గడపవచ్చు. వాటర్ స్పోర్ట్స్‌లో భాగంగా స్విమ్మింగ్, స్నార్కెలింగ్, కయాకింగ్ లాంటి ఆటలను ఎంజాయ్ చేయవచ్చు. కర్మత్‌లో పూర్తిస్థాయి వాటర్ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. సాహసం చేయగలిగిన వారు స్కూబా డైవింగ్, విండ్ సర్ఫింగ్, పారా సెయిలింగ్ లాంటి ఆటల్లో మునిగితేలవచ్చు.సూపర్ డీలక్స్ ఏసీ రూమ్‌కు ఇద్దరికైతే రూ.11 వేలు, ఒక్కరికైతే రూ.8 వేలు. అదనంగా ప్రతి మనిషికి రూ.5 వేలు. డీలక్స్ ఏసీ రూమ్‌కు ఇద్దరికి రూ.9 వేలు, ఒక్కరికి రూ.6 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.4 వేలు. ఎసీ స్టాండర్డ్ రూమ్‌కు ఇద్దరికి రూ.7 వేలు, ఒక్కరికి రూ.5 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.3500. నాన్ ఏసీ రూమ్‌కు ఇద్దరికి రూ.5 వేలు, ఒక్కరికి రూ.3 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.2500. డిసెంబర్‌లో 10 శాతం పెంపు వర్తిస్తుంది.

4. తారాతాషి ప్యాకేజీ

తారాతాషి ప్యాకేజీ కవరత్తి దీవి సందర్శనకు సంబంధించినది. కవరత్తి లక్షద్వీప్ పరిపాలనా రాజధాని. ప్యాకేజీలో భాగంగా దీవిలో నాలుగు నుంచి ఐదు రోజుల బస ఉంటుంది. అద్దపు అడుగు కలిగిన బోటులో స్విమ్మింగ్, స్నార్కెలింగ్, స్కూబా డైవింగ్ చేయవచ్చు. ప్యాకేజీలో భాగంగా ఇతర వాటర్ స్పోర్ట్స్‌ను కూడా ఆఫర్ చేస్తున్నారు. ఈ టూర్‌తో మీ హాలీడేస్ ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ ద్వీపంలో బీచ్ ముందుగల పర్యాటకుల గుడిసెల్లో బస ఉంటుంది.

సూట్ రూమ్‌కు ఇద్దరైనా ఒక్కరైనా కనీసం రూ.11 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.4 వేలు.

5. తిన్నకరలో టెంట్‌లు

ఈ ప్యాకేజీ మీరు మీ సొంత దీవుల్లో ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తిన్నకర దీవి బంగారం దీవికి ఎదురుగా ఉంటుంది. విస్తారమైన సరస్సు తీరంతోపాటు పగడపు ఒడ్డును కలిగి ఉండటం ఈ దీవి ప్రత్యేకత. ఈ తిన్నకర అనేది అగట్టి నుంచి ఈశాన్యంగా 8



కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న కన్నీటి చుక్క ఆకారపు దీవి. ఈ దీవిలోని పనోరమా ఆవరణ, అద్భుతమైన సరస్సులు, సిల్వాన్ సముద్ర తీరాలు, ఎండలో తడిసిన ఇసుక, అద్భుతమైన సముద్ర వృక్షజాలం, జంతుజాలం మిమ్ములను మంత్రముగ్ధులను చేస్తుంది. కయాక్స్, గ్లాస్ బాటమ్డ్ బోట్స్ లాంటి వాటర్ స్పోర్ట్స్ క్రాఫ్ట్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. మీరు బీచ్ వాలీబాల్ ఆడవచ్చు, సన్ బాత్ చేయవచ్చు.

గుడారాలకు అద్దె ఇద్దరికి రూ.10 వేలు, ఒక్కరికి రూ.8 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.4 వేలు.

6. బంగారం దీవిలో కాటేజీలు

ఈ బంగారం దీవి 120 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ దీవిలో జనావాసాలు లేవు. ఈ దీని పగడపు దిబ్బలచే ఆవరింపబడిన సరస్సుతో చుట్టుముట్టబడి ఉంటుంది. ఇది ప్రపంచంలోని ఉత్తమ విహార ప్రదేశంగా గుర్తింపు పొందింది. బంగారం దీవి నిండా ఉన్న కొబ్బరి తోటల్లో అందమైన చేపలు, పందికొక్కులు, చిలుకలు, పఫర్ ఫిష్‌లు, సన్యాసి పీతలు, సముద్ర పక్షులు కనువిందు చేస్తాయి. స్కూబా డైవింగ్, బీచ్ గేమ్స్, స్విమ్మింగ్, స్నార్కెలింగ్, డీప్ సీ ఫిషింగ్ వంటి అనేక సాహసాలు చేసే సౌకర్యం ఉంది. రిసార్ట్‌లో 60 పడకల బీచ్ కాటేజీలు (నాన్ ఏసీ), అనేక వంటకాలను అందించే బహుళ-వంటకాల రెస్టారెంట్ ఉన్నాయి. విమానాశ్రయం ఉన్న అగట్టి నుంచి బంగారం దీవికి చేరుకోవచ్చు.చార్జీలుజి కాటేజీల చార్జీ ఒక్కరైనా ఇద్దరైనా కనీసం రూ.18 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.8500.

7. స్కూబా డైవ్ ప్యాకేజీ

ఈ ప్యాకేజీలో భాగంగా అన్ని డైవింగ్ పరికరాలను అందిస్తారు. స్విమ్మింగ్ స్కిల్స్, డైవింగ్‌కు అభ్యర్థి ఫిట్‌గా ఉన్నట్లు తెలిపే డాక్టర్ సర్టిఫికెట్ తప్పనిసరి. డైవింగ్ కోర్సులో పాల్గొనడానికి కనీస వయస్సు 14 సంవత్సరాలు ఉండాలి.

వర్సిటీకి పాల్కుర్కి పేరు సముచితం



తెలుగు భాషా సంస్కృతులకు, చరిత్రకు 'తెలంగాణ' తొట్ట తొలుత వికాస కేంద్రంగా నిలిచింది. ఆ తర్వాతే మిగతా తెలుగు నేలకు సంస్కృతీ వికాసం విస్తరించింది. అలాంటి బంగారు నేలపై వెయ్యేండ్లకు పైగా చారిత్రక సాక్ష్యంగా నిలిచిన భాగ్యనగరం నేడు తెలుగు వారలకు వికాసభూమి, నివాస భూమి, వ్యాపారకేంద్రం, విద్యల నిలయంగా నిలిచింది.తెలుగు భాష ప్రాచీనత్వం కోసం తెలంగాణ సాహిత్యాన్నే ఆధారంగా తీసుకొని ప్రాచీన హోదాను కేంద్రం నుంచి వాదించి, గెలిచి తెచ్చుకున్నాం. అలాంటి మనం ఓ విశ్వవిద్యాలయానికి అందులో ప్రాచీన సంస్కృతీ కళలకు పట్టుకొమ్మ అయిన విశ్వ విద్యాలయానికి ఒక ప్రాచీన మహాకవి పేరు పెట్టుకోలేమా? అసలు పాల్కుర్కి అధ్యయనాంశంగా ఒక పీఠమే ప్రభుత్వం ఏర్పర్చాలి. అలాంటిది ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఈ తెలుగు విశ్వవిద్యాలయానికి ఈ మహాకవి పేరు పెట్టుకోవడం ఎంతో సముచితం.ఈ హైదరాబాద్ మహానగరంలోని విద్యా వికాసానికి కేంద్ర స్థానాలైన విశ్వ విద్యాలయాల్లో తెలుగు విశ్వ విద్యాలయం ఒకటి. నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మానసపుత్రికగా, ఆయన హయాంలో అన్ని కళా కేంద్రాలను అంతర్గర్భీకరించుకొని నగరం నడి బొడ్డున అందరికీ అందుబాటులో నాంపల్లి కేంద్రంగా డిసెంబర్, 2 1985లో తెలుగు విశ్వవిద్యాలయం వికసించింది. దీన్ని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో 1998లో 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'గా పేరు మార్చినారు. సంస్కృతం, జ్యోతిషం, క్లాసికల్ తెలుగు, నృత్యం, సంగీతం, చరిత్ర, ఇతర కళలు ఇలా అనేక సంస్కృతీ విభాగాలకు విద్యార్జన కేంద్రమైంది.ప్రస్తుతం ఉమ్మడి రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయి పదేండ్లు గడిచిన కారణంగా అన్ని అంశాల్లో విభజన అయి, ఈ విశ్వవిద్యాలయం కూడా ద్విధావిభక్తం అవుతోంది. తెలంగాణ విభాగానికి అనగా హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయానికి నామీకరణం, నామ్నీకరణం దిశగా ప్రయాణిస్తున్నది. సురవరం ప్రతాపరెడ్డి పేరును ఇదివరలో కొందరు సూచించారు.అయితే, ఇవి ఆధునిక విద్యా విషయాల విశ్వవిద్యాలయాలు కావు. ప్రాచీన సాహిత్యం, సంస్కృతీ, కళల నిలయాలు. వీటికి ప్రాచీనుల పేర్లు తగినవిగా ఉంటాయి. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (రాజమండ్రి), వేమన విశ్వ విద్యాలయం (కడప), తిక్కన విశ్వవిద్యాలయం (నెల్లూరు) వంటి పేర్లతో ఆంధ్రులు వాటిని సముచితంగా గౌరవించుకున్నారు. తెలంగాణలోని ఈ విశ్వవిద్యాలయానికి ప్రాచీన తెలుగు కవులు లేరా? పేర్లు దొరకవా? ఆధునిక తెలంగాణ వైతాళికుల పేర్లు పెట్టాలా? అనేది ప్రశ్న.బాగా ఆలోచిస్తే తెలంగాణకు ప్రాచీన సాహిత్య మణి కిరీటంలోని శిరోమణి వంటి పాల్కుర్కి సోమనాథుడున్నాడు. ఇతడు తెలంగాణకే కాదు, తెలుగు సాహిత్యానికే 'స్వతంత్ర తొలి తెలుగు కవి.' ఈతని శిష్ట సాహిత్యం, పద సాహిత్యం, శతక సాహిత్యం, స్తుతి సాహిత్యం పండితులకు పామరులకు ఉపాదేయమైంది. మిగిలిన కవులెలా ఉన్నా, ఈయన పేరు తెలియని తెలుగు వాడుండరు. ప్రసిద్ధుడైన ఈ మహాకవి తెలుగు సాహిత్య లోకానికే స్ఫూర్తిదాత. తెలంగాణ జాతికి నిత్యః ప్రాతః స్మరణీయుడు. అంతేకాదు, అత్యంత ప్రాచీనుడు. ఈయన కాలం 11వ శ. అంతం. ఇంత ప్రాచీనుడైన ప్రతిభావంతుడైన మహాకవి మరొకరు లేడు.తెలుగు భాష ప్రాచీనత్వం కోసం తెలంగాణ సాహిత్యాన్నే ఆధారంగా తీసుకొని ప్రాచీన హోదాను కేంద్రం నుంచి వాదించి, గెలిచి తెచ్చుకున్నాం. అలాంటి మనం ఓ విశ్వవిద్యాలయానికి అందులో ప్రాచీన సంస్కృతీ కళలకు పట్టుకొమ్మ అయిన విశ్వ విద్యాలయానికి ఒక ప్రాచీన మహాకవి పేరు పెట్టుకోలేమా? అసలు పాల్కుర్కి అధ్యయనాంశంగా ఒక పీఠమే ప్రభుత్వం ఏర్పర్చాలి. అలాంటిది. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఈ తెలుగు విశ్వవిద్యాలయానికి ఈ మహాకవి పేరు పెట్టుకోవడం ఎంతో సముచితం. అందరికీ సమ్మతంగా ఉండే భేషైనా కీర్తిమంతమైన చర్య. ముఖ్యమంత్రి, విద్యామంత్రులు ఈ విషయంగా పరిశీలించగలరని మనవి.అయితే, సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు సంగతేమిటని ఒక ప్రశ్న తలెత్తుతుంది. వీరు తెలంగాణలోని ఆధునిక సాంస్కృతిక వైతాళికుల్లో అద్యగణనీయుడు. ఈయన తెలంగాణలో పుట్టకుంటే, తెలంగాణ సంస్కృతీ, కళావారసత్వం, రాజకీయ వికాసం ఒక వందేండ్ల వెనుకకు ఉండేదంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి మహానుభావుడి పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టరాదా అని ప్రశ్న. అయితే, ఒక ప్రాచీన మహాకవి కోసం తపించి, పాల్కుర్కి సోమనను గణనలోకి తీసుకున్నాం.సురవరం ప్రతాపరెడ్డి పేరును ఒక విశ్వవిద్యాలయానికి పెట్టవలసిందే. అంతటి యోగ్యత వారిది. ఆ బాధ్యత మనందరిది. ప్రస్తుతం పాలమూరు విశ్వవిద్యాలయం ఉంది. ఇది కొత్త విశ్వ విద్యాలయాల్లో ఒకటి. పైగా ఈ విశ్వవిద్యాలయం సురవరం వారి సొంత జిల్లాలోనిది. వారు ఆ జిల్లా వాసులే గనుక, వారిపేరు ఆ విశ్వవిద్యాలయానికి పెడితే సముచితంగా ఉంటుంది. 'సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం, లేదా సురవరం ప్రతాపరెడ్డి పాలమూరు విశ్వవిద్యాలయం' అన్నా సముచితంగా ఉంటుంది.అంతేకాదు తెలంగాణ రాష్ట్ర వాసులందరే కాక విశేషించి పాలమూరు జిల్లా స్థానికులు కూడా బాగా హర్షిస్తారు. ప్రతాపరెడ్డి గారంటే అభిమానించే వారు కూడా ఈ నిర్ణయాన్ని గౌరవిస్తారు, ఆహ్వానిస్తారు. సురవరం వారికి గూడా మనం ప్రేమపూర్వకంగా, నివాళి అర్పించినట్టుంటుంది. ఒకరు ప్రాచీన వైతాళికునిగా, మరొకరు ఆధునిక తెలంగాణ వైతాళికునిగా ఉభయులను 'పాల్కుర్కి సోమన, సురవరం ప్రతాపరెడ్డి గారలను' సంభావించి, సముచిత గౌరవమిచ్చి తెలంగాణ జాతికి వారిచ్చిన అమూల్య సంస్కృతీ వారసత్వాన్ని గౌరవించుకున్నట్టుంటుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com